క్లుప్తంగా

వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని వినతి

నార్కట్‌పల్లి : గత ప్రభుత్వం వీఆర్‌ఏలను రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసిందని, వాటిని అమలు చేయడంతోపాటు 61 ఏళ్లు నిండిన వీఆర్‌ఏల వారసులకు విద్యార్హత బట్టి ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం వీఆర్‌ఏలు తహసీల్దార్ పద్మకు వినతి పత్రం అందజేశారు. 61 ఏళ్లు నిండిన వీఆర్‌ఏలు 3797 మంది ఉన్నారని, వారి వారసులకు జీఓ నంబర్ 81, 85, 98 ప్రకారం విద్యార్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.

నేడు సన్మానం

మర్రిగూడ: పదవీకాలం ముగిసిన మండలంలోని 18 గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు శనివారం మండల కేంద్రంలో సన్మానం నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి తెలిపారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు చేసిన సేవలను ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని అన్నారు.

పరిహారం అందని భూముల పరిశీలన



మ్యాప్ పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీరాములు

మర్రిగూడ: శివన్నగూడ రిజర్వాయర్ నిర్మాణంలో భూసేకరణలో భాగంగా 18 ఎకరాల భూమికి పరిహారం అందలేదని వెంకేపల్లికి చెందిన రైతులు ఇటీవల తహసీల్దార్ కార్యాలయంలో వినతులు అందించారు. శుక్రవారం దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు ఆ భూములను పరిశీలించారు. త్వరలోనే అర్హులకు పరిహారం అందించనున్నట్లు ఆర్డీఓ తెలిపారు. ఆయన వెంట మర్రిగూడ తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఇరిగేషన్ ఈఈ రాములునాయక్, డీఈ సురేందర్‌రెడ్డి, వంశీ, రవినాయక్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మర్రిగూడ: అజ్జిలాపురం గ్రామంలో గల శ్రీబుగ్గ లక్ష్మీనరసింహస్వామి, శివన్నగూడ గ్రామంలో గల శ్రీ నీలకంఠరామస్వామి ఆలయాల నూతన కమిటీలకు శనివారం నుంచి 20 రోజుల వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మీ తెలిపారు. ఆసక్తి కలిగిన గ్రామస్తులు జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న బర్రెలక్క

శాలిగౌరారం: గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించడం వల్ల పేద ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని బర్రెలక్క అలియాస్ శిరీష అన్నారు. మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ పట్టణానికి చెందిన కేబీకే హాస్పిటల్ వారు నిర్వహించిన వైద్యశిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, వడ్లకొండ పరమేశ్, సింగిల్ విండో వైస్‌చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం

నార్కట్‌పల్లి: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లంల, చౌడంపల్లి గ్రామ పంచాయతీల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ యాదగిరి, ఏపీఓ యాదయ్య, ఈసీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు సన్మానం

చిట్యాల: ఉరుమడ్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎంగా పనిచేసి బదిలీపై వెళ్లిన దేవపాలకు పాఠశాల ఆవరణలో శుక్రవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం దేవపాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం డి.స్వామి, లతీఫ్, నాగయ్య, నజీరున్నిసా, మహేశ్వరి, కృష్ణ, శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు యాదయ్య, రామ్మూర్తి పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

మర్రిగూడ: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

‘ఆదర్శ’లో ప్రవేశాలకు వేళాయె

- ఈ నెల 22 వరకు దరఖాస్తుల స్వీకరణ
- ఏప్రిల్ 7న అర్హత పరీక్ష
- ఇంగ్లిష్ మీడియంలో విద్యాబోధన



మర్రిగూడ ఆదర్శ పాఠశాల

మర్రిగూడ: ఇంగ్లిష్ మీడియంలో చదవాలనుకునే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ఓ వరం. వేలకు వేలు ఖర్చు పెట్టి దూర ప్రాంతాల్లో కార్పొరేట్ సంస్థల్లో పిల్లలకు చదువు చెప్పించాలంటే తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారుతోంది. మర్రిగూడ మండల కేంద్రంలో నెలకొల్పిన ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుండడంతో తల్లిదండ్రులకు ఆర్థిక భారం తప్పడంతోపాటు పేద విద్యార్థులు తమలో దాగి ఉన్న నైపుణ్యాన్ని ప్రపంచానికి తెలియజేస్తున్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

ఆదర్శ పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరానికిగాను 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రవేశాలకు ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది. ఫిబ్రవరి 22 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. 6వ తరగతిలో చేరే వారికి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న ఆయా పాఠశాలల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, 7,8,9,10 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి అదేరోజు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు విద్యాధికారులు తెలుపుతున్నారు. పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు రూ.125, మిగతావారు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో వంద సీట్లు, 7,8,9,10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నారు.

ఏప్రిల్ 1 నుంచి హాల్ టికెట్ల డౌన్‌లోడ్

దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 1 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి. పరీక్ష ఫలితాల ప్రకటన తరువాత మెరిట్ జాబితా ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు. మే 25 నుంచి 31 వరకు సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టి ప్రవేశాలు కల్పిస్తారు. ఈ పరీక్షా విధానం వంద మార్కుల ప్రశ్నాపత్రం తెలుగు, ఇంగ్లిషు మీడియంలో ఉంటుంది. 6వ తరగతిలో తెలుగు, గణితం, ఎన్విరాన్‌మెంటల్, సైన్స్, ఆంగ్లం పాఠ్యాంశాల్లో ఒక్కో సబ్జెక్ట్ నుంచి 25 ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నాపత్రం పూర్తిగా ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది.

ఇంటర్ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం

ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించే దూర ప్రాంతాల బాలికలకు మొదటి సంవత్సరంలో 50 మంది, ద్వితీయ సంవత్సరంలో 50 మంది చొప్పున హాస్టల్‌లో మొత్తం 100 మంది బాలికలకు వసతి కల్పిస్తున్నారు. 6నుంచి 10వ తరగతి చదివే దూర ప్రాంత విద్యార్థినులకు కూడా హాస్టల్ వసతి కల్పిస్తే మరింత ఉన్నతంగా చదువుతారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

ఎన్‌ఎంఎంఎస్ కు విద్యార్థుల ఎంపిక

2013 నుంచి మర్రిగూడ మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల కొనసాగుతోంది. 2015 నుంచి ఇప్పటివరకు మర్రిగూడ మండలంలో పదో తరగతి ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులే టాపర్లుగా నిలుస్తున్నారు. 8వ తరగతిలో నిర్వహించే ఎన్‌ఎంఎంఎస్(నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) స్కాలర్ షిప్‌కు ఈ పాఠశాల నుంచి ఎంతో మంది విద్యార్థులు ఎంపికై ఏడాదికి రూ.12వేల చొప్పున స్కాలర్‌షిప్ పొందుతున్నారు. 2017–18లో 9మంది, 2018–19లో ఆరుగురు, 2019–20లో ఇద్దరు, 2020–21లో నలుగురు, 2021–22లో ముగ్గురు, 2022–23లో ముగ్గురు మొత్తంగా 27 మంది స్కాలర్‌షిప్ పొందారు. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వం ఈ స్కాలర్‌షిప్ అందిస్తుంది.

ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ పొందుతున్నా



“ నేను ప్రస్తుతం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నా. 8వ తరగతిలో నిర్వహించిన ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించడంతో 9,10వ తరగతుల్లో ఏడాదికి రూ.12వేల చొప్పున స్కాలర్‌షిప్ అందింది. ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ వరకు ఈ స్కాలర్‌షిప్ వస్తుందని అధ్యాపకులు తెలిపారు.

–జంపాల తేజస్వి, ఇంటర్మీడియట్ విద్యార్థిని

విద్యార్థులు టాపర్లుగా నిలవడం అభినందనీయం



“ మా పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో ఎనిమిదేళ్లుగా మండల టాపర్లుగా నిలవడం అభినందనీయం. ఇందులో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాం. విద్యార్థులకు పాఠశాలతోపాటు హాస్టల్‌లో కూడా అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి.

–ఎస్.శివస్వరూపరాణి, ప్రిన్సిపాల్, ఆదర్శ పాఠశాల మర్రిగూడ

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



కట్టంగూర్ : మాట్లాడుతున్న శ్రీదేవిరెడ్డి

కట్టంగూర్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి అన్నారు. శుక్రవారం కట్టంగూర్ మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ మండల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ నెల 4, 8 తేదీల్లో నిర్వహించనున్న గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు పబ్బు వెంకన్న, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కోమటి భాస్కర్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్, పాదూరి వెంకట్‌రెడ్డి, పసుల సైదులు, మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, కారంపూడి సాయికుమార్, బొడ్డుపల్లి ఆంజనేయులు, ముడుసు భిక్షపతి, నాగరాజు, ఐతగోని శివ, బసవోజు వినోద్, నాగరాజు, మల్లికార్జున్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మోదీ పథకాలను ప్రతి గడపకు వివరించాలి

నకిరేకల్ : ప్రధాని మోదీ గత పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించి ప్రజలను చైతన్యపరచాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, గావ్ చలో అభియాన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ పల్నాటి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. నకిరేకల్‌లో శుక్రవారం జరిగిన చలె బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల శాఖ అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, అసెంబ్లీ కో కన్వీనర్ మాదూరి ప్రభాకర్‌రావు, నాయకులు గుడుగుంట్ల సాయన్నగౌడ్, బుడిగె సైదులు, పసూనూరి సైదులు, చౌగోని నాగయ్య, బుడిగె సైదులు, గర్రె మురళి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



సమ్మె నోటీసు అందజేస్తున్న యూనియన్ నాయకులు

నల్లగొండ టూటౌన్: మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఎన్‌ఎమ్మార్ కార్మికులను పర్మినెంట్ చేసి ప్రతి నెలా వేతనాలు చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు ఎండీ.సలీం దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 16న దేశ వ్యాప్తంగా చేయనున్న సమ్మె నోటీసును యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్‌కు అందజేశారు. అనంతరం సత్తయ్య మాట్లాడుతూ జీఓ 60 ప్రకారం రూ.19000, రూ.22,500, రూ.31000 లు కేటగిరీలవారీగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఆదివారాలు, పండుగ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, పందుల లింగయ్య, పాండు, నరసింహ, కత్తుల సావిత్రమ్మ, రాములు, కత్తుల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ‘గుత్తా’ జన్మదిన వేడుకలు



చిట్యాల: కేక్‌ను కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, గుత్తా అమిత్‌రెడ్డి



కనగల్ : ఆలయంలో పూజలు చేస్తున్న అమిత్‌రెడ్డి

చిట్యాల: రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాలలో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్‌ఎస్ నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డితో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుత్తా యువసేన అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, చిట్యాల పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, నాయకులు కర్నాటి ఉప్పల్‌రెడ్డి, రాచకొండ కిష్టయ్య, పల్లపు బుద్ధుడు, తేరటుపల్లి హన్మంతు, శీలా సత్యనారాయణ, రంగా వెంకన్న, మర్ల రాంరెడ్డి, పోలెపల్లి సత్యనారాయణ, కుక్కల భిక్షం, చిన్నపాక నాగరాజు పాల్గొన్నారు.

మునుగోడు: శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మునుగోడులోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. బండారి రఘు, పందుల పాపయ్య, బొల్లం సైదులు, హరిబాబు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దర్వేశిపురం ఆలయంలో అమిత్ పూజలు

కనగల్: శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం దర్వేశిపురం ఆలయంలో గుత్తా అమిత్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా కనగల్ మండల కేంద్రంలో జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్ ఆధ్వర్యంలో గుత్తా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, అయితగోని స్వామిగౌడ్, నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, హరికృష్ణ, చనగాని యాదగిరిగౌడ్, మండలి పరమేష్, మద్దిరాల శ్రీనివాస్‌రెడ్డి, కంచరకుంట్ల రవీందర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులున్నారు.

బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారులు



కేతేపల్లి : ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దారు మధుసూదన్‌రెడ్డి

కేతేపల్లి: సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తయిన నేపథ్యంలో మండలంలోని 16 గ్రామాలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. తమకు కేటాయించిన గ్రామ పంచాయతీల్లో శుక్రవారం అధికారులు బాధ్యతలు స్వీకరించారు. కేతేపల్లికి ఎస్.మధుసూదన్‌రెడ్డి(తహసీల్దారు), ఇనుపాముల, బండపాలెం, కొండకిందిగూడెం గ్రామాలకు బి.పురుషోత్తం(ఏఓ), చెర్కుపల్లి, తుంగతుర్తి గ్రామాలకు దివ్య(డీటీ), భీమారం గ్రామానికి డి.మౌనిక(ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ), కొప్పోలు, ఉప్పలపహాడ్, చీకటిగూడెం గ్రామాలకు పి.మహేష్(ఐబీ ఏఈ), కాసనగోడు, కొత్తపేట, బొప్పారం గ్రామాలకు ఎ.రమేష్(ఎంపీఓ), గుడివాడ, ఇప్పలగూడెం, కొర్లపహాడ్ గ్రామాలకు హరికృష్ణ(ఎంపీడీవో) ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు స్వీకరించారు.

నార్కట్‌పల్లి : సర్పంచ్‌లు పదవీకాలం ముగియడంతో నార్కట్‌పల్లి మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు గాను 13 మంది ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. శుక్రవారం అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు బాధ్యతలు స్వీకరించినట్లు మండల ప్రత్యేక అధికారి వెంకయ్య తెలిపారు. నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా బి. సత్యనారాయణ(ఎంపీఓ), బి.వెల్లంల, అవురవాణి, చౌడంపల్లి గ్రామాలకు ఎండీ అజామ్‌ఖాన్(డిప్యూటీ తహసీల్దార్), యల్లారెడ్డిగూడెం, సేర్వాగూడెం, దసరిగూడెం గ్రామాలకు బి.పద్మ(తహసీల్దార్), చెరువుగట్టు, చెన్నసారాయణపురం, కొండపాకగూడెం గ్రామాలకు జి. యాదగిరి(ఎంపీడీఓ), ఏపీ లింగోటం, మాదవ యడవల్లి, పోతినేనిపల్లి గ్రామాలకు పి.మోహన్(పంచాయతీ రాజ్ ఏఈ), నెమ్మాని, మాండ్ర, తిరుమలగిరి గ్రామాలకు ఇందిర(సర్వేయర్), తొండల్వాయి, జువ్విగూడెం గ్రామాలకు ప్రదీప్‌కుమార్(సూపరింటెండెంట్), చిన్నతుమ్మలగూడెం, చిప్పలపల్లి గ్రామాలకు సుజాత(వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్), అక్కెనపల్లి, బాజకుంట గ్రామాలకు ఆంజనేయులు(ఏఈఈ ఇరిగేషన్), నక్కలపల్లి, శాపల్లి గ్రామాలకు జోత్స్న(వెటర్నరీ డాక్టర్), అమ్మనబోలు గ్రామానికి గిరిప్రసాద్(ఎంఏఓ), పల్లెపహాడ్, బెండలపహాడ్ గ్రామాలకు అరుణ్‌కుమార్(ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్), గోపలాయిపల్లి, ఏనుగులదోరి గ్రామాలకు రమాదేవి(ఏఈఈ ఇరిగేషన్) స్పెషల్ ఆఫీసర్లుగా బాధ్యతలు స్వీకరించారు.

కట్టంగూర్ : సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో మండలంలోని 22 జీపీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కట్టంగూర్ జీపీ మండల ప్రత్యేక అధికారిగా ఎంపీడీఓ పోరెళ్ల సునిత, అయిటిపాముల, రామచంద్రాపురం జీపీలకు ఎంపీఓ అథర్ పర్వేజ్, ఈదులూరు, నల్లగుంటబోలు జీపీలకు తహసీల్దార్ డి స్వప్న, పిట్టంపల్లి, బొస్కర్లబాయి, ఇస్మాయిల్‌పల్లి జీపీలకు ఐబీ ఏఈ బి.శారద, పామనగుండ్ల, ఎరసానిగూడెం జీపీలకు పశువైద్యాధికారి భూక్యానాయక్, దుగినవెల్లి, ముత్యాలమ్మగూడెం జీపీలకు పీఆర్ ఏఈ ఎండీ.జలీల్ అహ్మద్, పరడ, నారెగూడెం జీపీలకు డీటీ సుకన్య, కల్మెర, మునుకుంట్ల జీపీలకు ఐబీ ఏఈ రాజశేఖర్‌రెడ్డి, కురుమర్తి, వండెనపల్లి జీపీలకు సూపరింటెండెంట్ చింతపల్లి చలపతి, చెర్వుఅన్నారం, గార్లబాయిగూడెం జీపీలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జె నవీన్, బొల్లేపల్లి, మల్లారం జీపీలకు ట్రాన్స్‌కో ఏఈ ఆర్ఎన్‌జే కుమార్‌లు ప్రత్యేక అధికారులుగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో అబ్బగోని రమేష్‌గౌడ్, గుమ్ముల మోహన్‌రెడ్డి, వంగాల అనిల్‌రెడ్డి



పుష్పగుచ్ఛం అందజేస్తున్న కౌన్సిలర్ నవీన్‌కుమార్‌గౌడ్, తదితరులు

నల్లగొండ: కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కౌన్సిలర్లు మారగోని నవీన్‌కుమార్‌గౌడ్, సయ్యద్ సమద్, మహ్మద్ ఇబ్రహీం, ఆలకుంట్ల మోహన్‌బాబు, శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ నేలపట్ల రమేష్, గ్రంథాలయ మాజీ చైర్మన్ రేఖల భద్రాద్రి, జూకూరి రమేష్, వంగాల అనిల్‌రెడ్డి, జూలకంటి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నదానం, రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



పండ్లు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

నల్లగొండ టౌన్: అంగన్‌వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ప్రతినిధులు స్త్రీ శిశు సంక్షేమ శాఖ వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణికి వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని అనేక అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేని కారణంగా గర్భిణులు, చిన్నారులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్రాల్లో వాష్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలని, సరైన నీటి వసతి కల్పించాలని కోరారు. కేంద్రాలకు కమర్షియల్ గ్యాస్ కాకుండా డొమెస్టిక్ గ్యాస్ ఇవ్వాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు అమలు చేయాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షురాలు జొన్నలగడ్డ వెంకటరమణ, జిల్లా కార్యదర్శి మజ్జిగపు సునీత, కోశాధికారి పుట్ట సునీత, అసోసియేట్ ప్రెసిడెంట్ శశికళ ఉన్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

చండూరు: ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి మాదిగలకు ఇచ్చిన హామీని బీజేపీ నిలబెట్టుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లగంటి రమేష్ మాదిగ అధ్యక్షతన శుక్రవారం చండూరు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం చండూరు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా: కురుపాటి శంకర్ అధికార ప్రతినిధిగా గుండెల శ్రవణ్, ఉపాధ్యక్షులుగా ఆకారపు మల్లికార్జున్, పోలే సురేష్, ప్రధాన కార్యదర్శిగా నల్లగంటి విజయరామరాజు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్నమాదిగ, ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు ఆకారపు యేసు, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ బాధ్యులు బుసిపాక శంకర్, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి గంటకంపు అశోక్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు యాలాద్రి, బుసిపాక సురేష్, వాసు, ఇరిగి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

లెప్రసీ రహిత జిల్లాగా మార్చాలి



ఐరన్ టానిక్‌లు అందజేస్తున్న ఐఎంఏ సభ్యులు

నల్లగొండ టౌన్: లెప్రసీ రహిత జిల్లాగా మార్చడానికి సమష్టిగా కృషి చేయాలని నీలగిరి ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి కోరారు. శుక్రవారం యాంటి లెప్రసీ డే సందర్భంగా స్థానిక లెప్రసీ హాస్పిటల్‌లో లెప్రసీ రోగులకు ఐరన్ సిరప్ బాటిళ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ లెప్రసీతో ఇబ్బందులు పడుతున్న వారికి ఐఎంఏ అండగా నిలుస్తుందన్నారు. లెప్రసీ రోగుల పట్ల వివక్ష చూపకుండా ప్రేమగా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ రమేష్, ఉపాధ్యక్షురాలు డాక్టర్ రాజేశ్వరి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లారావు, చంద్రశేఖర్, అంబిక, సిసిలి, రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం



పదవీ విరమణ పొందిన సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎంపీపీ


మునుగోడు: గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల్లో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ఎంపీపీ కర్నాటి స్వామి అన్నారు. పదవీ కాలం పూర్తిచేసుకున్న మండలంలోని సర్పంచ్‌లకు శుక్రవారం మునుగోడు ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సర్పంచ్‌లు ఐదేళ్ల కాలంలో చేపట్టిన ప్రతి మంచి పనిని ప్రజలు చిరకాలం గుర్తుచేసుకుంటారన్నారు. ఎంపీడీఓ ఆర్.భాస్కర్ గౌడ్, తహసీల్దార్ నరేందర్, సూపరింటెండెంట్ విజయప్రసాద్, మండల పంచాయితీ అధికారి సుమలత, డిప్యూటీ తహసీల్దార్ ఎన్.నరేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మునుగోడు: మండలంలోని చొల్లేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కదిరె లింగయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. లింగయ్య మృతదేహాన్ని ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. లింగయ్య అంత్యక్రియల నిమిత్తం రూ.15వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వనం నిర్మలయాదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బుడిగపాక రవి, మాజీ సర్పంచ్ ముప్ప రవీందర్‌రెడ్డి, గోదాల శంకర్‌రెడ్డి, బొడ్డు శంకరయ్య, జనిగల ముత్యాలు, వంగూరి రామచంద్రం, అశోక్, కేశబోయిన మల్లేష్, బేరి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

నార్కట్‌పల్లి : మండలంలోని మాండ్ర హైస్కూల్‌లో 2005–06 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన కొణం శ్రీశైలం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శ్రీశైలం కుమార్తె కొణం అమూల్య పేరుమీద రూ.50 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి శుక్రవారం బాధిత కుటుంబానికి బాండ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దొండ రమేష్, మేడి మహేష్, జెర్రిపోతుల ఉపేందర్, మిర్యాల నర్సింహ, చొల్లేటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు